‘రుణమాఫీ’ని వేగవంతం చేయాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, జూలై 30(నమస్తే తెలంగాణ): రుణమాఫీ ప్రక్రియను బ్యాంకర్లు వేగవంతంగా కొనసాగించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండో విడుత రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమానికి కలెక్టర్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా హాల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీవీల ద్వారా సీఎం రుణమాఫీ కార్యక్రమాన్ని రైతులు, బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు వీక్షించారు. సీఎం ప్రకటన అనంతరం కలెక్టర్ జిల్లాలోని 16,527 మంది రైతులకు రూ.154.58 కోట్లను రుణమాఫీ కోసం బ్యాంకులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మొదటి విడుతలో రూ.లక్ష వరకు రుణమాఫీ జరిగిందని, ఇందులో 27,066 మంది రైతులకు రూ.145.55 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. మొదటి విడుతలో 1,140 మంది రైతులకు వివిధ కారణాలతో రుణమాఫీ జరగలేదని, త్వరలోనే వీరి సమస్యను పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.

కంట్రోల్ రూం ఏర్పాటు

అర్హత ఉండి ఎవరికైనా రుణమాఫీ అందని పక్షంలో వారి కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎకరికైనా రుణమాఫీ అందని పక్షంలో కంట్రోల్ రూం నెంబర్ 08545 220351, 08545 233525కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, డీఏవో సుధాకర్‌రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిశోర్ పాండే, వనపర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు, బ్యాంకర్లు, రైతులు పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

వనపర్తి టౌన్, జూలై 30: వనపర్తి జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో భూ సేకరణకు సంబంధించి రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా అప్పాయిపల్లి, గోపాల్‌పేట మండలంలోని మన్నన్‌నూర్, సల్కలాపూర్‌కు వారం రోజుల్లో పీడీ అవార్డు జారీ చేయాలని భూసేకరణ అధికారిని ఆదేశించారు. గణపసముంద్రం, మదన్‌రావుపల్లి, మామిడిమాడ ప్రాంతాల్లోని భూ సేకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి ఇతర సమస్యలపై పునరావాస కేంద్రంలో త్వరలో సమీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నగేశ్, భూ సేకరణ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఏసీఈ సత్యశీలారెడ్డి, ఈఈ మధుసూదన్‌రావు, కేశవరావు, పీఆర్ ఈఈ మల్లయ్య ఉన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్‌సురభి

సాగులో మెళకువలు పాటించాలి

పెద్దమందడి, జూలై 30: రైతులు కష్టపడి సాగుచేసే పంటలో మెళకులు పాటించి అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం మండలంలోని మణిగిల్ల శివారులో రైతులు సాగు చేసిన పంటలు, క్రాప్ బుకింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు పంటలసాగులో వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులు సాగుచేసిన పంటలను నమోదు చేసే ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు, మందులు ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతువేదికలో రెండో విడుత రైతు రుణమాఫీపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సాంకేతికలోపం వల్ల ఆన్ కాకపోవడంతో వెళ్లిపోయారు. కార్యక్రమంలో ఏవో సైదులు యాదవ్, ఏఈవో జయప్రకాశ్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి
- కలెక్టరేట్ ఎదుట ధర్నా, కలెక్టర్‌కు డిమాండ్లపై వినతి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి

గద్వాల, జూలై 30: భారత్‌మాల రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులందరికీ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వాల్మీకి కమ్యూనిటీ హాల్‌లో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదన్న అధ్యక్షతన నిర్వహించిన నిర్వాసిత రైతుల జిల్లా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ ఎదుట బైటాయించి ధర్నా చేశారు. ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ సంతోష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూమికి బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధరకు అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన రైతులకు రీఆర్బిట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఆరు మండలాల పరిధిలో 19గ్రామాల రైతుల నుంచి 800 ఎకరాల భూమి సేకరించినా వారికి తగిన నష్టపరిహారం ఇవ్వకుండా కార్యాలయాల చుట్టూ తిప్పడం సరికాదన్నారు. నెలరోజుల్లో సమస్యలు పరిష్కరించాలని లేకపోతే విడుతల వారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు రామచంద్రారెడ్డి, బాల్‌రెడ్డి, వీరన్నగౌడ్, వెంకటస్వామి, నర్సింహ, గట్టన్న రైతులు పాల్గొన్నారు.

గర్భిణీ మృతిపై అదనపు కలెక్టర్ విచారణ

దవాఖానను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పెబ్బేరు, జూలై 30: పెబ్బేరులో ఇటీవల ఓ ప్రైవేట్ దవాఖాన వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణి పుష్పలత మృతి ఘటనకు సంబంధించి మంగళవారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ దవాఖానను సందర్శించారు. ఘటనకు కారణమైన బ్రహ్మారెడ్డి దవాఖానకు చేరుకొని రికార్డులను పరిశీలించారు. దవాఖానలో రోగులకు కల్పిస్తున్న వసతుల గురించి ఆరా తీశారు. ఆయన వెంట వచ్చిన డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మృతి చెందిన పుష్పలత అంతకు ముందు పలు ఆరోగ్య సమస్యలతో సతమతవుతోందన్నారు. ఆమె రెండు గర్భసంచులను కలిగి ఉందని, కిడ్నీ వ్యాధితో బాధపడుతోందని తమ విచారణలో వెల్లడైందన్నారు. ఈ నేపథ్యంలో గుండెపోటు, రక్తస్రావంతో ఆమె మరణించి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. పోస్టుమార్టం నివేదిక వస్తేనే పూర్తి నిజాలు తెలుస్తాయని చెప్పారు.

కల్తీ కల్లు విక్రయిస్తే కఠిన చర్యలు

మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

- ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, జూలై 30: కల్తీ కల్లు విక్రయించే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీస్, ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కల్లు దుకాణాల్లో కల్తీ జరగగా కఠినంగా వ్యవహరించాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఇందుకు పోలీస్‌శాఖ సహకారం ఉంటుందని తెలిపారు. ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో జిల్లాలో కల్తీకల్లు సరఫరా, రవాణా వినియోగ నివారణకు కృషి చేయాలని సూచించారు. కల్లు దుకాణాలు, కల్లు డిపోల్లో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. అనుమానం ఉన్న దుకాణాల్లో శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్ పరీక్షలు నిర్వహించి కల్తీ కల్లును గుర్తించి తయారీదారులపై కేసులు నమోదు చేయాలన్నారు. సమావేశంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు భీమ్‌కుమార్, రవిబాబు, టాటాబాబు, ఎక్సైజ్ సీఐలు గణపతిరెడ్డి, హన్మన్‌నాయక్, ఎస్సైలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ సర్టిఫికెట్లు

గద్వాల అర్బన్, జూలై 30: విద్యార్థుల చదువులకు ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి చేరుకునే అవకాశం ఉందని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్ సంస్థ నుంచి అందజేసిన స్కాలర్‌షిప్ సర్టిఫికెట్లను మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇంటర్మీడియట్ చదవడానికి ఒక్కో విద్యార్థికి రూ.1500 బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ మొత్తం క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్ సంస్థ బెంగళూర్ నుంచి సీఎస్ఆర్ యాక్టివిటీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, బ్యాంక్ అధికారులు ఉన్నారు.

రైతు ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, జూలై 30: రైతు ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ సంతోష్ అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెండో విడుత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో కలిసి లబ్ధిదారులైన రైతులకు రెండో విడుత రుణమాఫీ చెక్కులను అందజేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ద్వారా జిల్లాలోని రైతుల ఖాతాల్లో రూ.169,12,49,829 జమ చేస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా ఈనెల లక్షలోపు రుణాలు మాఫీ చేయగా.. ప్రస్తుతం రూ.లక్షా యాభైవేలలోపు రుణాలను మాఫీ చేస్తూ నిధులు విడుదల చేసిందన్నారు. రుణమాఫీ ద్వారా జిల్లాలో మొదటి విడుతలో 24,398 రైతులకురూ.144.09కోట్ల మేర లబ్ధి చేకూర్చగా మలి విడుతలో 18,141మంది రైతులకు రూ.169.12కోట్ల నిధులను వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందన్నారు. రుణమాఫీ విషయం లో ఇబ్బందులుంటే వాటిని పరిష్కరించేందుకు ఫిర్యాదులను స్వీకరించి ప్రతి రైతుకు ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతిరైతు ప్రయోజనం పొందేలా బ్యాంకర్లు, వ్యవసాయశాఖ అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు గోవిందనాయక్, సక్రియానాయక్, సంగీత లక్ష్మి, వెంకటలక్ష్మి, సహకార శాఖ అధికారి ప్రసాద్‌రావు, లీడ్‌బ్యాంక్ మేనేజర్ అయ్యపురెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

సెల్‌ఫోన్ల అప్పగింత

పెబ్బేరు, జూలై 30: పెబ్బేరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల చోరీకి గురైన సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని, బాధితులకు అందజేసినట్లు ఎస్సై హరిప్రసాదరెడ్డి మంగళవారం తెలిపారు. మూడు సెల్‌ఫోన్లను దొంగలు ఎత్తుకెళ్లారని ఫిర్యాదులు రాగా కేసు నమోదు చేసి టెక్నాలజీ సాయంతో స్వాధీనం చేసుకున్నామన్నారు.

మొబైల్‌షాప్‌లో చోరీ

ఎర్రవల్లి చౌరస్తా, జూలై 30 : మొబైల్‌షాప్‌లో చోరీ జరిగి రూ.76వేలు అపహరణకు గురైన ఘటన కోదండాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై స్వాతి కథనం మేరకు కోదండాపూర్‌కు చెందిన షేక్‌షఫీ గ్రామంలోనే స్టేజీ వద్ద మొబైల్‌షాప్ నడుపుతున్నాడు. ఎప్పటిలాగే సోమవారం రాత్రి షాప్‌నకు తాళంవేసి ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం వచ్చి చూడగా షెటర్‌తాళం పగులగొట్టి గుర్తు తెలియని దుండగులు షాప్‌లోని రూ.76వేల నగదు, నాలుగు మొబైల్‌ఫోన్లు దొంగలించినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిఘా నేత్రాలతో నేరాలు అదుపు

చిన్నంబావి, జూలై 30: గ్రామాల్లో నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడంతోనే నేరాలను అరికట్టవచ్చని ఎస్సై రమేశ్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని బెక్కెంలో గ్రామ పెద్దలు 16 సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడంతో వారితో చర్చించారు. కార్యక్రమంలో బెక్కెం గ్రామపెద్దలు కృష్ణ, బాలకిష్టయ్య, బాలస్వామి, కాంతయ్య, గోపాల్, లాలూపాషా, శివ, వెంకటస్వామి, రాజు, లింగస్వామి తదితరులు ఉన్నారు.

కబ్జాకు గురి కాకుండా చూడాలి

అలంపూర్, జూలై 30 : మున్సిపాలిటీలో ప్రభుత్వ కాలేజీ ఎదుట ప్రైవేట్ వాహనాల పార్కింగ్ స్థలం కబ్జాకు గురికాకుండా చూడాలని డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయం, తాసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, సభ్యులు కలీములా, మర్దన్, సునీల్, అన్వర్, సలాం, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాధన సర్వేకు సిద్ధం చేయాలి

మల్దకల్, జూలై 30: 2021 జాతీయ సాధన సర్వేకు విద్యార్థులను సిద్ధం చేయాలని మండల నోడల్ అధికారి నరేశ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అమరవాయి జెడ్పీహెచ్‌ఎస్‌లో మొదటి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్పీలు మురళీధర్‌రెడ్డి, ఆంజనేయులు, రాఘవేంద్ర, నాగరాజు కార్యదర్శి విజయలక్ష్మి, సీఆర్‌పీ పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల వితరణ

వడ్డేపల్లి, జూలై 30 : మండలంలోని జక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ కృష్ణవేణి, భర్త శేషన్న తమ కుమార్తె శ్రీనిక పుట్టినరోజు సందర్భంగా ఎంఈవో నర్సింహులు చేతుల మీదుగా 50 స్కూల్ బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తేజ, పాఠశాల స్థలదాత వెంకటేశ్, కొంకల హెచ్‌ఎం అబ్దుల్ అన్వర్, అంగనివాడీ టీచర్ లక్ష్మీదేవమ్మ, ఎంవీ ఫౌండేషన్ హనిమిరెడ్డి, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు వితరణ

వడ్డేపల్లి, జూలై 30 : మండలంలోని కొంకల ప్రభుత్వ పాఠశాలకు వేరే గ్రామాల నుంచి వస్తున్న ఆరు గురు పేద విద్యార్థులకు గ్రామానికి చెందిన యువకులు శివరాం, కుర్వ భూపాల్, రాఘవేంద్రాచారి సొంత ఖర్చులతో సైకిళ్లను కొనుగోలు చేసి పాఠశాలలో వారికి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం అబ్దుల్ అన్వర్, సీఆర్‌పీఎఫ్ కన్వీనర్ సుధాకర్, ఎంవీ ఫౌండేషన్ హనిమిరెడ్డి, సీఆర్‌పీఎఫ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల

కొత్తకోట, జూలై 30: గరిపెల్లి ట్రస్టు పత్తిపాక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బడి పిల్లల సృజనాత్మక కార్యశాలకు తెలంగాణ వ్యాప్తంగా ఎంపిక చేసిన 30 పాఠశాలల్లో ఆగస్టు 2న నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను మంగళవారం ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌చారి, విద్యార్థులు విడుదల చేశారు. కార్యక్రమంలో కార్యశాల కన్వీనర్ నరేశ్‌కుమార్, రాఘవేంద్రశర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

చిన్నంబావిలో ఆశ వర్కర్లను అరెస్ట్ చేసి ఠాణాకు తరలించిన పోలీసులు

చిన్నంబావి, జూలై 30: ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని చేపడుతున్న ఉద్యమాన్ని అరెస్టులతో ఆపలేరని ఆశ వర్కర్లు పేర్కొన్నారు. మంగళవారం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాని హైదరాబాద్‌లోని ఎన్‌హెచ్‌ఎం కమిషనరేట్ ఎదుట రాష్ట్ర కమిటీ నిర్వహించే శాంతియుత ధర్నాకు బయల్దేరిన ఆశ వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. అనంతరం సాయంత్రం సొంత పూచీకత్తుపై వదిలివేశారు.

అక్రమ అరెస్ట్‌లు సరికాదు..

ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్ల సాధనపై శాంతియుతంగా ధర్నాకు బయల్దేరిన వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పీటీసీ వెంకట్రామమ్మ ఖండించారు. రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని, ప్రజలు స్వేచ్ఛగా తమ భావాలను వ్యక్తపరచలేకపోతున్నారన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు రామచంద్రమ్మ, యశోద, రాజమ్మ, సునీత, రాధా, సుజాత, వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్టు

అయిజ, జూలై 30 : కనీస వేతనంతోపాటు ఉద్యోగ భద్రత, ప్రభుత్వ అలవెన్స్‌లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైదరాబాద్‌లోని వైద్యశాఖ కమిషనరేట్ ముట్టడికి పిలుపునిచ్చిన ఆశ కార్యకర్తలను మంగళవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఎస్సై విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో ఐదుగురు ఆశ కార్యకర్తలను అదుపులోకి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ముందస్తు అరెస్టయిన వారిలో దేవమ్మ, నాగబాల, అలివేలమ్మ, కవిత, మేనక ఉన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

ఉండవెల్లి, జూలై 30 : ప్రజాసంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సీఐటీయూ మండల అధ్యక్షుడు వెంకటేశ్ అన్నారు. ఆశ కార్యకర్తల డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు వెళ్తున్నవారిని పోలీసులు గృహ నిర్బంధం, సీఐటీయూ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు.

జీపీ కార్మికులను రెగ్యులర్ చేయాలి

వనపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో జీపీ కార్మికులు

వనపర్తి టౌన్, జూలై 30: జీపీ కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జీపీ కార్మికుల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ ముట్టడికి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలో ముందస్తుగా కార్మికులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి వేతనాలు ఇవ్వాలని, కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్ల సాధనకు చలో హైదరాబాద్ చేపట్టడం జరిగిందన్నారు. అరెస్టైన వారి లో పంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

చెరుకు రైతులకు బోనస్ ప్రకటించాలి

అమరచింత, జూలై 30: చెరుకురైతులకు రూ.వెయ్యి బోనస్ ప్రకటించి ఆదుకోవాలని చెరుకు రైతుల సంఘం నాయకులు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా చెరుకురైతుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజన్న స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒత్తిడి తీసుకురావాలని సీఎంకు వినతిపత్రం అందజేశామన్నారు. సీఎంను కలిసిన వారిలో వాసరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజు, నారాయణ తదితరులు ఉన్నారు.

గడువులోగా మొక్కలు నాటాలి

గోపాల్‌పేట, జూలై 30: గడువులోగా మొక్కలు నాటే టార్గెట్ పూర్తిచేయాలని జెడ్పీ సీఈవో యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో ఉపాధిహామీ పనులు, వనమహోత్సవాల పురోగతి, పనిదినాలు, వేతనాలు, మొక్కలు నాటే టార్గెట్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ.. ఈ సంవత్సరం 60,300 టార్గెట్‌కుగానూ 78శాతం లక్ష్యాన్ని చేరుకోగా, మిగిలిన లక్ష్యం మూడు రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో నాగేంద్రం, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీబాయి, ఎంపీడీవో శంకర్, ఎంనీవో నరేందర్ పాల్గొన్నారు.

సీడ్ ఎంపికపై రైతులకు అవగాహన

గద్వాల రూరల్, జూలై 30: రైతులు నాణ్యమైన సీడ్‌ను ఎంపిక చేసుకొని సాగు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని నేషనల్ సీడ్ కార్పొరేషన్ ఏరియా మేనేజర్ కేశవమూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని అనంతపురం రైతు వేదికలో నాణ్యమైన సీడ్ ఎంపికపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఈ అఖిల్‌దేవ్, మల్లికార్జున్, వెటర్నరీ డిపార్ట్‌మెంట్ శంకరయ్య, డాక్టర్ యామిని, ఏఈవో భాస్కర్, ఎన్‌సీ మౌనికరెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

పాన్‌గల్, జూలై 30: మండలంలోని గోప్లాపూర్‌కు చెందిన కావలి బాలపీరు, ఈశ్వర్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలతో ఒక్కొక్కరికి రూ.2,50,000 ఎల్‌వోసీ చెక్కులు మంజూరు చేయించారు. సంబంధిత చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుల్లారావు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

స్త్రీనిధి రుణాలతో ఆర్థికాభివృద్ధి చెందాలి

అమరచింత, జూలై 30: ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని మున్సిపల్ కమిషనర్ నూరుల్ నదీబ్, మెప్మా కో ఆర్డినేటర్ యువరాజు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశమై మాట్లాడారు. సమావేశంలో ఆర్పీలు, ఖాజా, సంగీత, రాజేశ్వరి ఉన్నారు.

సమీకృత వ్యవసాయంపై అవగాహన

మల్దకల్, జూలై 30: మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం రైతునేస్తంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం అధ్వర్యంలో శాస్త్రవేత్తలు సమీకృత వ్యవసాయంపై రైతులకు వీసీ ద్వారా అవగాహన కల్పించారు. ఏవో రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విత్తన ఎంపిక, వాటి సాగుపై డాక్టర్ గోవర్ధన్ వివరించగా.. సమీకృత వ్యవసాయం, వేదజల్లే పద్ధతిపై రైతు మల్లికార్జున్ తన అనుభవాన్ని వివరించారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమంలో రైతులు తమకు అవసరమైన వాటిపై చర్చించారు. కార్యక్రమంలో గద్వాల డివిజన్ అధికారులు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా చేస్తే చర్యలు

గద్వాలటౌన్, జూలై 30: మానవ అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి సుధారాణి, డీసీపీవో నర్సింహులు సూచించారు. అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ, కైలాస్ సత్యర్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రచార పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో సొసైటీ, ఫౌండేషన్ సభ్యులు సహదేవుడు, శైలజ, విజయభారతి, ఆర్‌పీఎఫ్ ఎస్సై అసదుల్లా, యాంటీహ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ శ్రీనివాసులు, వెంకటయ్య పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, జూలై 30: ప్రపంచ మానవ అక్రమ రవాణా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం కైలాస్ సత్యర్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ వారు మదనాపురం రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేఎస్‌సీఎఫ్ సభ్యుడు హరికృష్ణ, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు విజయ్‌కుమార్, సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేషన్ సభ్యురాలు కవిత, మదనాపురం కేఎస్‌సీఎఫ్ ఇన్‌చార్జి సోషల్ మొబిలైజర్ రజినీకాంత్, రాజశేఖర్ పాల్గొన్నారు.

విద్యావలంటీర్లను నియమించాలి

వనపర్తి టౌన్, జూలై 30: ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమున్న చోట విద్యా వ